# పత్రికా ప్రకటన

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH), అమరావతి

File No.REVGNT-BSEC/2/2025-SA(B5)-COLGNT

కలెక్టరు వారి కార్యాలయము,
గుంటూరు,
తేది: 08-07-2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు (MSME) లను ప్రోత్సహించేందుకు, నవీన ఆలోచనల సంస్కృతిని ప్రోత్సహించేందుకు మరియు ఇన్నోవేషన్ డ్రైవ్ ను ముందుకు నడిపించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ హబ్‌ను ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కేంద్ర హబ్ (Central Hub) గా ఏర్పాటు చేసి ప్రాంతీయంగా స్టార్టప్‌లు మరియు ఇన్నోవేషన్ కార్యకలాపాలను ప్రోత్సహించడం జరుగుతుంది. దీనికి సంబంధించి ఆర్థిక వ్యవహారాల మరియు ఇతర పర్యవేక్షణ కోసం ఒక Chartered Accountant మరియు ఒక Company Secretary ను ఒక సంవత్సర కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికన (Extendable) నియమించుటకు గాను ఆసక్తి మరియు ఈ క్రింది అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించబడటమైనది మరియు సదరు అభ్యర్థులు తమ దరఖాస్తులను (Technical Qualification & Financial Quotation) ను jointcollectorguntur@gmail.com ఈమెయిల్ ద్వారా గానీ లేదా ప్రత్యక్షంగా జాయింట్ కలెక్టర్ సి.సి. చాంబర్, కలెక్టర్ వారి కార్యాలయం, గుంటూరు నందు తేది. 09.07.2025 నుండి 12.07.2025 వరకు ఉ.10.30 గం|| నుండి సా.05.30 గం|| వరకు స్వీకరించబడునని తెలియపరచడమైనది.

| వ.సం. | పదవి పేరు | ప్రధాన బాధ్యతలు | అర్హతలు మరియు అనుభవం |
|---|---|---|---|
| 1. | Chartered Accountant (CA)<br><br>పని ప్రదేశం: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH), అమరావతి, 4th Floor, Mayuri Tech Park, Bypass Road, Mangalagiri, Guntur<br><br>హోదా: కాంట్రాక్టు – 1 సంవత్సరం (Extendable) | • అకౌంటింగ్, బడ్జెట్ తయారీ, ఆర్థిక నివేదికలు మరియు Companies Actతో పాటు ఇతర ఆర్థిక చట్టాల ప్రకారం నిర్వహణ.<br>• ప్రభుత్వ మరియు భాగస్వామి నిధుల కోసం Utilization సర్టిఫికెట్లు సిద్ధం చేసి సమర్పణ.<br>• TDS, GST, ఆదాయపు పన్ను, ROC దాఖలాలు మరియు సంబంధిత నిబంధనల మేరకు టైం ఫైలింగ్స్.<br>• స్టాట్యూటరీ, అంతర్గత, CAG మరియు FCRA సంబంధిత ఆడిట్లు సమన్వయం.<br>• ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు భాగస్వాముల నుండి వచ్చే నిధుల ప్రవాహ నిర్వహణ.<br>• ప్రభుత్వ ఇన్క్యుబేటర్ ప్రోగ్రాముల క్రింద గ్రాంట్ డిస్బర్స్మెంట్ కు సంబంధించి CA సర్టిఫికెట్లు తయారీ.<br>• స్టార్టప్ కార్యక్రమాల ఆర్థిక సమీక్షలు, ప్రొక్యూర్‌మెంట్‌కు మద్దతు.<br>• బ్యాంకులు, ఫండింగ్ ఏజెన్సీలు మరియు నియంత్రణ సంస్థలతో సమన్వయం.<br>• బహిరంగ ఆర్థిక సహాయం కోసం ఆర్థిక ప్రతిపాదనలు తయారు చేయడంలో సహాయం. | • ICAI సభ్యత్వం ఉన్న Chartered Accountant<br>• కనీసం 3 సంవత్సరాల అనుభవం<br>• ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇన్క్యుబేటర్లు, CSR లేదా సెక్షన్ 8 సంస్థల అనుభవం<br>• CSR, కార్పొరేట్ ఫండింగ్, FCRAపై అవగాహన అవసరం<br>• అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్, ఫైనాన్షియల్ టూల్స్ పట్ల ప్రావీణ్యం అవసరం. |

| | | | |
|---|---|---|---|
| 2. | Company Secretary (CS)<br><br>పని ప్రదేశం: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH), అమరావతి, 4th Floor, Mayuri Tech Park, Bypass Road, Mangalagiri, Guntur<br><br>హోదా: కాంట్రాక్టు – 1 సంవత్సరం (Extendable) | • Companies Act, 2013 మరియు సెక్షన్ 8 నిబంధనల ప్రకారం సెక్రటేరియల్ కంప్లైయెన్స్ మరియు గవర్నెన్స్‌ను నిర్ధారించడం.<br>• స్టాట్యూటరీ రిజిస్టర్లు నిర్వహణ, వార్షిక రిటర్న్లు (MGT-7, AOC-4), షేర్ అలాట్‌మెంట్లు, రెజల్యూషన్లు దాఖలు.<br>• బోర్డు, AGM మరియు కమిటీ సమావేశాల నిర్వహణ, నోటీసులు, అజెండాలు, మినిట్స్ తయారీ.<br>• సంస్థ మరియు విద్యా భాగస్వాములతో ఒప్పందాలు, MoUs రూపొందించడం.<br>• ROC, MCA, ఇతర రెగ్యులేటరీ సంస్థలతో సమన్వయం.<br>• స్టార్టప్‌ల కోసం కంపెనీ నమోదు, ఫండింగ్ ఒప్పందాలు, IP నమోదు, ఆడిట్లు మొదలైన వాటికి సెక్రటేరియల్ మద్దతు.<br>• Code of Conduct, FCRA, Conflict of Interest, Whistleblower, Data Privacy వంటి పాలసీల రూపకల్పన మరియు అమలు.<br>• బోర్డుకు పాలసీ మార్పులు, CEO వంటి ముఖ్యమైన నియామకాలపై సలహా ఇవ్వడం.<br>• సెక్రటేరియల్ మరియు లీగల్ ఆడిట్లు నిర్వహించడం.<br>• ఇన్వెస్టర్ సంబంధాలు, షేర్ అలాట్‌మెంట్లు మరియు బోర్డు స్థాయి కంప్లైయెన్స్ నిర్వహణ. | • ICSI సభ్యత్వం కలిగిన Company Secretary.<br>• కనీసం 3 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.<br>• సెక్షన్ 8 సంస్థలు, స్టార్టప్ ఇన్క్యుబేటర్లు, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల అనుభవం<br>• పాలసీ అమలు, గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్, స్టాట్యూటరీ ఫైలింగ్స్ పట్ల మంచి అవగాహన అవసరం. |

కావున, ఆసక్తి కలిగిన మరియు అర్హత కలిగిన అభ్యర్థులు పై తెలిపిన విధముగా దరఖాస్తు చేసుకొనవచ్చును అని తెలియజేయడ మైనది.

Joint Collector, Guntur
& Director, RTIH, Amaravati

టు
డిప్యూటీ డైరెక్టరు
జిల్లా పౌరసంబంధాల శాఖ
గుంటూరు